

18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





మంగళవారం 24 డిసెంబర్ 2024 పేజీలు 10


# మహోన్నత వ్యక్తి పివి నర్సింహారావు

## మల్లు భట్టి విక్రమార్క



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి భారత రత్న భారత మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నర్సింహారావుఅని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్డులోగల పి.వి. జ్ఞాన భూమిలో మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నర్సింహారావు 20వ వర్ధంతి సంస్మరణ సభ సందర్భంగా మాజీ ప్రధాని పి.వి.ఘాట్‌వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతోకల్సి ప్రత్యేకంగా సమాధిమీద పుష్పగుచ్ఛం ఉంచి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిస్థితి ఎంతో కష్టతరమైన సమయంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి దేశాభివృద్ధికి ఏనలేని సేవలు అందించి,దేశమును ఆర్థిక ప్రగతివైపుకు నడించారని ఆయన శ్లాఘించారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుంచారని, విద్యకు సంబంధించి ఆనేక సంస్కరణలు తెచ్చి,గురుకులాలు, నవోదయ పాఠశాలలు ఏర్పాటుచేసి విద్యా వ్యవస్థలో నూతన ఒరవడిని తీసుకువచ్చిన గొప్ప విద్యావేత్త పి.వి.నర్సింహారావుఅని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నర్సింహా రావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని,పి.వి.కి ఘనంగా నివాళులు అర్పించారు.



### ఆత్మగౌరవంతో జీవించేలా చేసిన

# మహానేత కేసీఆర్

## ఎమ్మెల్యే కెపి వివేకానంద్




దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చి ఆత్మగౌరవంతో జీవించేలా చేసిన మహానేత బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని, గత పాలకుల హయాంలో నిర్మించినటువంటి ఇరుకు ఇరుకు ఇళ్లను కాకుండా విశాలవంతమైన ఇళ్లను నిర్మించి ఇచ్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌అన్నారు.సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ సముదాయం నుండి సికింద్రాబాద్ వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుపేదలు అధికంగా నివసించే డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంగా ఇప్పటికే కుత్బుల్లాపూర్ లోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనలో భాగంగా విద్యుత్, మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, బస్సు సదుపాయం వంటి వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించామని,

మిగతా 2లో

### ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా

# అధికారులు పనిచేయాలి

## జలమండలి ప్రజావాణి కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కరమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు సూచించారు.సోమవారం హాఫీజ్ పెట్ జలమండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్బంగా మంచి నీటి సరఫరా,యూజీడీ నిర్వహణపై కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు కాలనీ వాసుల నుండి వచ్చిన వినతి పత్రాలను పరిగణలోకి తీసుకొని అత్యవసర పనులపై తక్షణమే స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదు పై స్పందించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదుపై స్పందించాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు.అంతే కాకుండా పనులు చేపడుతున్న సమయంలో ప్రజలకు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇక భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల వ్యవస్థను ఆధునీకరించాలని అన్నారు.

మిగతా 2లో

# ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,మేజర్ న్యూస్..ముస్లీంల అభ్యున్నతికి కృాఎషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కోన్నారు. సోమవారం మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని న్యూ నరసింహనగర్ కాలనీలోని మసీదు ఏ అలీ అబు తాలిబ్ నూతన భవన నిర్మాణానికి స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమ ంలో మాజీ కార్పోరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్,గంధం నాగేశ్వర్ రావు,ముస్లీం నాయ కులు వాషింగ్ ఖాన్,ఇమామ్, ముస్తఫా మజాయిన్,హనీఫ్,ఎండి రిజ్వాన్,ఎండి జావీద్, ముజాహిద్ నవాజ్,కబీర్ భాయ్,నిసార్ అహ్మద్ గోరి,దండెం నరేందర్ పాల్గోన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం
24 డిసెంబర్ 2024

# గొర్రెలకు నట్టల నివారణ మందులను సబ్సిడీపై సరఫరా చేయాలి

**● గొర్రెల కాపరులకు 5 వేల రూపాయల పెన్షన్ మంజూరు చేయాలి ● గొర్రెల కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్రంలో గొల్ల, కురుమల ప్రధాన జీవనాధారమైన గొర్రెలకు నట్టల నివారణ మందులను సబ్సిడీపై సరఫరా చేయాలని గొర్రెల కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 10 లక్షల కుటుంబాలు గొర్రెల పెంపకంతో జీవనం సాగిస్తున్నారని, రాష్ట్రంలో 7 వేల గొర్రెల పెంపకం దారుల సంఘాలు ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలిపారు. గతంలో గొర్రెలకు నాణ్యమైన మందులను సబ్సిడీపై ఇచ్చే వారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సబ్సిడీపై నట్టల నివారణ



మందులను సరఫరా చేయడం లేదన్నారు. దుకాణాల్లో సరైన మందులు లేక నాసిరకం మందులు అంటగడుతున్నారని ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించి సబ్సిడీపై నాణ్యమైన మందులను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విదంగా గొర్రెల కాపరులకు 5 వేల రూపాయల పెన్షన్ ఫథకాన్ని ప్రవేశ పెట్టాలని, ఫారెస్ట్ భూములలో గొర్రెలు మేపుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలోనే 40 లక్షల గొర్రెలు ఉన్నాయని, గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు. రాబోయే మంత్రి వర్గ విస్తరణలో యాదవులకు మంత్రి పదవి కెటాయించాలన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని భగత్ సింగ్ నగర్ వాసుల ధర్నా

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాదారుల కబంధహస్తాల్లో చిక్కుకుపోతుంటే.. సంబంధిత అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని భగత్ సింగ్ నగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ లోని గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు భగత్ సింగ్ నగర్ వాసులు ధర్నా నిర్వహించారు. గత కొన్ని రోజులుగా 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని దోబీ ఘాట్ వద్ద గల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాదారులు కబ్జా చేస్తుండగా, అధికారులు మాత్రం ఆ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడకపోవడంపై భగత్ సింగ్ నగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ నగర్ లోని దోభిఘాట్ వద్ద గట కొన్ని రోజులుగా కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ దాదాపు 16 రూములను నిర్మించి ఫ్లాట్ కి 50 లక్షల చొప్పున వసూలుచేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ కబ్జా విషయంపై అటు ఎమ్మార్వో అధికారులకు, ఇటు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని,



ప్రభుత్వాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతోనే ఈ ధర్నాకు దిగామని తెలిపారు. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

## శాగంటి వెంకటేష్ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః డిసెంబర్ 29న జనగామ పట్టణంలో జరుగు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి తెలంగాణ రాష్ట్ర 3వ మహసభను విజయవంతం చేయాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. సోమవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ అంబేద్కర్‌నగర్‌లోని చాకలి ఐలమ్మ కాలనీలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్ రజక ఆధ్వర్యంలో మహసభ గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. జనగామ పట్టణంలోని ఎస్ఎంఆర్ పంక్షన్ హాలులో జరిగే మహసభకు రజకులు లక్షలాదిగా తరలిరావాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబ రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఓరుగంటి రాజ్ కుమార్, కాప్ర మండల అధ్యక్షులు కొత్తకోట క్రాంతికుమార్, సిహెచ్ యాదగిరి , పోలాస సాయికుమార్, సాంబరాజు, బాలరాజ్, అలుగునూరు సుభాష్, సత్తయ్య, సిద్దయ్య, కృష్ణ, స్వామి, రుద్రాక్ష సత్యానారయణ, రాజు, కనకమ్మ, బుచ్చమ్మ, కనకలక్ష్మి, కవిత, లక్ష్మి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి వారి పుష్కరిణి పునరుద్ధరణ వేడుకలు

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం, శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వేణుగోపాల స్వామి వారి పుష్కరిణి (కోనేరు) వునరుద్ధరణ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి.విశాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం చాలా పురాతన మైనదన్నారు. సుమారు 150 సంవత్సరాల క్రితం ఠాకూర్ రాజేందర్ సింగ్ పూర్వీకులచే నిర్మించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో జీవనది ఫౌండేషన్ వారు పాల్గొనడం అభినందనీయమన్నారు. గతంలో ఎలాగైతే వారు హైదరాబాద్, ఇతర జిల్లాలు, తెలంగాణ రాష్ట్రం,



ఆంధ్ర రాష్ట్రం అన్ని ప్రాంతాలలో ఉన్న జీవ నదులను, ఆలయాలకు సంబంధించిన పుష్కరిణిలు (కోనేరులు) కానివ్వండి, ఇలాంటి వాటన్నిటికీ వారు ముందుకొచ్చి సహకారం అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు. మొదలుపెట్టిన పుష్కరిణి (కోనేరు) వునరుద్ధరణ కార్యక్రమాన్ని, వచ్చే వైకుంఠ ఏకాదశికి ఆవిష్కరించు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ప్రధాన అర్చకులు తిరుమల మధుసూదనా చార్యులు, ఆచార్య తిరుమల కృష్ణ చైతన్య, తిరుమల రామానుజాచార్యులు, జీవనది ఫౌండేషన్స్ వ్యవస్థాపకురాలు లక్ష్మీ దుర్గ, జాతీయ అధ్యక్షురాలు మంజులా రాణి, కుత్బుల్లాపూర్ గ్రామస్తులు బూడిద రఘురాములగౌడ్, నార్ల కంటి శ్యామ్ కుర్మా, జిట్టా రామేశ్వర్ రెడ్డి,ఎల్లమొల్ల సుధాకర్ గౌడ్, ఠాకూర్ వీరేందర్ సింగ్, ఠాకూర్ విజయేందర్ సింగ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, కుంట వేణు, గుడ్డి శ్రీనివాస్, ఊరడి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవంతో జీవించేలా చేసిన మహానేత కేసీఆర్

**మొదటి పేజి తరువాయి :**త్వరలోనే అన్ని మౌలిక వసతులు పూర్తిచేస్తామన్నారు. అనంతరం బస్సులో నాయకులు, ప్రయాణికులతో కలిసి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, సాయి యాదవ్, ఆనంద్ కుమార్, బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బౌరంపేట పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్లు అర్కల జీతయ్య, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, బిఆర్ఎస్ మున్సిపల్ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా

# అధికారులు పనిచేయాలి



**మొదటి పేజి తరువాయి :**ప్రస్తుతం మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం నారాయణ,డిజిఎంలు వెంకటేశ్వర్లు, శరత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మేనేజర్లు సుబ్రమణ్యం ,యాదయ్య, సందీప్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, సునీత, రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లిటిల్ ఫ్లవర్స్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లిటిల్‌ఫ్లవర్‌హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో రిపోర్టర్ కాలే అమర్ కుమార్తె ప్రత్యేకంగా శ్రీ సరస్వతి మాత పాత్రను ధరించిన దృశ్యం సభికులందరిని ఎంతో ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో మున్సిపల్ అర్బన్ శాఖ డైరెక్టర్ టి.కె.శ్రీదేవి,పాఠశాల ప్రిన్సిపాల్ షాజహాన్ ఆంటోని,వైస్ ప్రిన్సిపల్ ఆపాలియో డిసౌజా,జగప్‌లు,డా. గురువన్‌రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా జాతీయ,అంతర్జాతీయ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన పలువురు విద్యార్థులకు ముఖ్య అతిథులచే పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలను,నగదును అందజేసి ఘనంగా సత్కరించారు.

# స్టాలిన్ నగర్ కాలనీలో సెమి క్రిస్మస్ వేడుకలు

## పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో కల్వరి మహిమ ప్రార్థన మందిరంలో స్థానిక నాయకురాలు రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీక్రిస్టమస్ వేడుకలలో డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాణి , రాజేష్ , పాస్టర్ రవికుమార్, జ్ఞానమ్మ , ప్రవీణ్ కుమార్, ఝాన్సీ, క్రైస్తవులు పాల్గొన్నారు.

# గౌతంనగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించండి

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, మురికివాడలలో మౌలిక సదుపాయాలు కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కోరారు. సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆమె, జిహెచ్ఎంసి కమిషనర్ ఇలాంబర్తిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పిం చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. గౌతంనగర్ డివిజన్ పరిధి లోని ఉత్తమ్ నగర్, మల్లికార్జున్ నగర్, గౌతం నగర్ తదితర కాలనీలలోని అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి ప్రతిపాదనలు పంపామని ఆ పనుల కోసం నిధులను మంజూరు చేయాలని కోరారు. తన వినతికి జీహెచ్ఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, ఆయా కాలనీలలో త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని కార్పొరేటర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాలసీబజార్ ఫర్ బిజినెస్, యువ ఆప్తల్మాలజిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భాగస్వామ్యం

**- లిటిగేషన్ రిస్కల నుంచి యంగ్ ఆప్తాల్మాలజిస్టలకు రక్షణ**

**- కవరేజ్ రూ.యాభై లక్షల నుంచి రూ. మూడు కోట్ల వరకు..**

హైదరాబాద్, మేజర్ న్యూస్:లిటిగేషన్ రిస్కల నుంచి యంగ్ ఆప్తాల్మాలజిస్టలను రక్షించడమే లక్ష్యంగా పాలసీబజార్, యంగ్ ఆప్తాల్మాలజిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా వైద్యులకు వృత్తిపరమైన నష్టపరిహార బీమా అందజేయబడుతుంది. కవరేజ్ రూ. 50 లక్షల నుంచి రూ. మూడు కోట్ల వరకు ఉంటుంది. ప్రీమియం సంవత్సరానికి రూ.963 నుంచి ప్రారంభమవుతుంది. నాన్ సర్జన్లు, సర్జన్లకు రూ.1,181 ఉంటుంది. ఏదైనా సంఘటన జరిగిన నాలుగు గంటలలోపు ప్రత్యేక సపోర్ట్ టీమ్ అందుబాటులో ఉంటుంది. 24/7 క్లెయిమ్‌లు, చట్టపరమైన సహాయం కలదు. వివాదాలను పరిష్కరించడం, క్లెయిమ్‌లు ప్రాసెస్ చేయడం, పరిష్కరించడం కోసం రౌండ్-ది-క్లాక్ మద్దతు ఉంటుంది. ఈ సందర్భంగా పాలసీబజార్ ఫర్ బిజినెస్ డైరెక్టర్, హెడ్ సజ్జ ప్రవీణ్ చౌదరి మాట్లాడుతూ వైద్యులు భాధ్యతలలో చట్టపరమైన, ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాలసీ బజార్ ఫర్ బిజినెస్, యంగ్ ఆప్తాల్మాలజిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తమ సభ్యుల కోసం వృత్తిపరమైన, వ్యక్తిగత బీమా అవసరాలను తీర్చేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. తద్వారా 360 డిగ్రీల రక్షణ కల్పించనున్నామని తెలిపారు. ఇది భారతదేశంలోని వైద్య నిపుణులకు కీలక బీమా పరిష్కారాలతో సాధికారత కల్పించే మా లక్ష్యంలో ఒక మైలురాయి అన్నారు. ఈ సందర్భంగా యంగ్ ఆప్తాల్మాలజిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు, గుర్గావ్‌కు చెందిన ఆఫ్థల్మాలజిస్ట్ డాక్టర్ ఆదిత్య సేథి మాట్లాడుతూ యువ శస్త్రచికిత్స నిపుణులకు ఎక్కువ ఆదాయం ఉండదన్నారు. కానీ లిటిగేషన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ రక్షణతో యువ నిపుణులు మరింత ధైర్యంగా, మరింత కచ్చితంగా ఉండగలుగుతారని పేర్కొన్నారు. ఇది మంచి వైద్యులుగా ఎదగడంలో సహాయపడుతుందని తెలిపారు.

# గచ్చిబౌలిలో జాతీయ స్థాయి 27,28. ఐఎంఏ, కాన్ఫరెన్స్

హైదరాబాద్ / మేజర్ న్యూస్: హైదరాబాద్ సిటీ బ్రాంచ్ ఆల్ ఇండియా మెడికల్ కాన్ఫరెన్స్ (%ఖుూూాం%) 2024, హైదరాబాద్ లో ఈనెల 27 28 న సెంటినరీ కన్వెన్షన్ సెంటర్, ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, గచ్చిబౌలి, హైదరాబాద్ లో నిర్వహి స్తున్నట్టు . %×హీూ% హైదరాబాద్ నగర శాఖ వెల్లడించింది. సోమవారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ప్రతినిధులు లమాట్లాడుతూ, 6000 మందికి పైగా సభ్యులతో తెలంగాణ రాష్ట్రంలో %×హీూ% పెద్ద సంగం గా దేశంలో, రాష్ట్రలో గుర్తింపుపొందిందని, ప్రతి శుక్రవారం చాదర్ ఘాట్ లోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో సాధారణ %జవీజు% కార్యక్రమాలు, ప్రసంగాలు కమ్యూనిటీ ఆరోగ్య సేవా కార్యకలాపాల వారసత్వాన్ని కలిగి ఉన్న %అఝ%, జరుగనున్న సదస్సులో, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్య, అధ్యాపకులు, స్పెషాలిటీల నుండి మెడికల్ టాపిక్ లపై ఉపన్యాసాలు అందించనున్న. సదస్సుకు దాదాపు 1500 మంది ప్రతినిధులు వస్తారని అంచనా వేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.. అదనంగా, అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెంట్రల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుందన్నారు. హెల్త్కేర్ ప్రొఫెషనల్స్పై హింస, క్వాకరీ, కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్, క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్, %ూజ ూచీణు% యాక్ట్, హెల్త్కేర్పై %+ూ%, హెల్త్ ఇన్సూరెన్స్, నేషనల్ మెడికల్ కమిషన్ (%చీవీజ), చీజుజు ౕ చీజుఋ% ఎగ్జామినేషన్లు, జూనియర్ డాక్టర్ల పని పరిస్థితులు, ఉపాధితో సహా మాకు సంబంధించిన అంశాలు జూనియర్ వైద్యుల అవకాశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారన్నారు. సంబంధిత.యూనియన్ బడ్జెట్ లో ఆరోగ్య సంరక్షణకు కేటాయింపులు చేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది. ప్రభుత్వానికి హెల్త్ మ్యానిఫెస్టో ఇచ్చిందే మేమని స్పష్టం చేసారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులతో నిమగ్నమై, దేశంలో ఆరోగ్య సంరక్షణ ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వారికి అవగాహన కల్పించామని,ఆరోగ్య సంరక్షణ నిపుణులపై ఏ రూపంలోనైనా హింసను తీవ్రంగా ఖండిస్తున్నామని. ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

# రేపు జీటీఎస్ ఆలయంలో అయ్యప్ప మండల పూజ మహోత్సవం

**-ఈనెల 26న రథోత్సవం — భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరిన ఆలయ ఈవో**

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని జీటీఎస్ కాలనీలో ఉన్న శ్రీ వీరాం జనేయ భవానీ శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో ఈనెల 25న (బుధ వారం) శ్రీ అయ్యప్ప స్వామి వారి మండల పూజ మహోత్సవం ఉంటుందని దేవాలయ కార్య నిర్వహణాధికారి జి.సుధాకర్ తెలిపారు. మండల పూజ సందర్భంగా ఉదయం 5 గంటలకు లక్ష్మీ గణ పతి హోమం, 7 గంటలకు సర్వాభిషేకం, 10 గంటల నుండి భజన కార్యక్రమం, మధ్యాహ్నం 1 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడతాయన్నారు. అదేవిధంగా ఈనెల 26 న (గురువారం) సాయంత్రం 6 గంటలకు రథోత్సవం ఉంటుందని ఈవో తెలిపారు.

## పెళ్లి సంబరం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బీజేపి మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ బీజేపి సంస్థాగత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతా మూర్తి కుమారుడు సౌరభ్ పెళ్లికి వచ్చి అభినందనలు తెలిపిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ - సతీమణి అపర్ణ

# జీవితం మాయ కాదు!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :జీవితం మాయ కాదు.గడిచిన కాలంంటా జ్ఞాపకాల ప్రపంచం లో ప్రతి రోజు ప్రతి సెకనూ పదిలమే.పుటలు తిప్పామా జీవితం డైరీలో ప్రతి అనుభూతి ని తిరిగి స్పర్శించగలం ఎక్కడా మాయ..కనిపించదు.సవాళు..ఆపదలు..ఊహించని సంఘటనలు సహజమే.రాసుకున్న ఎజెండాలో ఆగకుండా ముందుకు నడక సాగుతూనే ఉంటుంది.భాద్యతలు క్రమంలో సొంత జీవితం పై శ్రద్ధ చూపడం అవసరం.జీవితం సజావుగా సాగుతున్నప్పుడు..ఈ గోలంతా సాగిపోతూనే ఉంటు ది.సాగె ప్రవాహం లో దోసిలి పట్టి చూపే ఉదాహరణలు కడుపు నిండినపుడు చెప్పుముంటాం.జీవితం లో శోకం తో మనసు కరిగిపోయినప్పుడు గతానికి వర్తమానానికి లంకె తెగిన్నట్లు కన్పించి తిరిగిన మలుపు జీవితాన్ని ముందుపెడురుంది.కొత్త గా పుడతాం.కొన్ని సార్లు కాలం స్లో మోషన్ లో ఎదురవురుంది.బంధాల్ని మనతో ఉన్న పరిసరాల్ని పట్టుకునే ఉన్నప్పుడు ఆటుపోట్లు పెద్దగా మనల్ని ఏమీ చేయవు.ఏళ్ళు వచ్చిపోతున్నా ప్రేమల్ని మనసుల్ని తాజాగా కాపాడుకోవాలి.పెద్ద జీవితమనే కాలం లో మనం ఇప్పుడు వేసే ప్రేమ అడుగే..పెద్ద పండుగను మా ఆకు బహుమతిగా ఇస్తుంది.ఇది నిజం.జీవితం మాయ కాదు..ప్రేమే జీవితం...!!

## గ్రామ దేవతల దగ్గర కుమ్మర్లను పూజారులుగా నియమించే విధంగా ప్రభుత్వ జీవో కోసం కృషి చేయాలి : రేపాక రాంబాబు ప్రజాపతి



హైదరాబాద్,మేజర్ న్యూస్: గ్రామ దేవతల వద్ద అనాదిగా వొస్తున్న ఆచారరం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కుమ్మర్ల ను పూజారులుగా తెలంగాణ ప్రభుత్వం నియమించాలని, సంఘం అధ్యక్షులు. రేపాక రాంబాబు ప్రజపతి డిమాండ్ చేసారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, కుమ్మర సంఘం నాయకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిసి ఈ సమస్యపై శాసనమండలిలో ప్రస్తావించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన తీన్మార్ మల్లన్న, తప్పకుండా కుమ్మర్ల సమస్యల పరిష్కారానికి ముందుంటానని, శాసనమండలిలో ఈ విషయమై ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానని సానుకూలత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంభంపాటి సత్యనారాయణ ప్రజాపతి, మూలుగు జిల్లా చంద్రన్న ప్రజాపతి, హుజురాబాద్ అధ్యక్షులు ప్రభాకర్ ప్రజాపతి, ఎల్బీనగర్ శ్రీశైలం, మల్కాజ్గిరి సురేందర్ రామచంద్రయ్య, మట్టం రవికుమార్, జానయ్య తదితరులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిసి, వారి కులవృత్తి, మట్టి పాత్రలను అందజేసి జీవో కోసం ప్రయత్నించాలని మరోసారి కోరారు.

## ప్రజా సేవలోనే నిజమైన సంతృప్తి : భాగ్యానంద్ రావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రజా సేవలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ పార్టీ మౌలాలి సీనియర్ నేత మోనార్.భాగ్యానంద్ రావు అన్నారు. ఆదివారం రాత్రి తన పుట్టినరోజు సందర్భంగా మౌలాలికి చెందిన న్యాయవా దులు గున్నాల అరుణ్ గౌడ్ ,బాలరాజు గౌడ్ , సీనియర్ నాయకులు షరీఫ్ తదితరులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు ఆయన చేత కేక్ కట్ చేయించి 'హ్యాపీ బర్త్ డే భాగ్య అన్న' అంటూ కేక్ తినిపించి హార్దిక శుభాకాంక్షలు అందచేశారు. ఈ సందర్భంగా భాగ్యానంద్ మాట్లాడుతూ..మీ అందరి నడుమ జన్మదినో త్సవం వేడుకలు జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా అన్నదానం, పండ్లు పంపిణీ చేసిన అనుచరు లకు, తనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అభినందనలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బీజేపి మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ బీజేపి సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతా మూర్తి కుమారుడు సౌరభ్ పెళ్లికి వచ్చి అభినందనలు తెలిపిన బ్రహ్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగ ఫణి శర్మ మరియు రాజీవ్ భరద్వాజ్. దేశం లో మొట్ట మొదటి గా తెలుగు, సంస్కృతం భాషల్లో ద్వి సహస్ర అవధానం చేసిన వ్యక్తి గా చరిత్ర పుటల్లో ఎక్కిన బ్రహ్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగ ఫణి శర్మ.

# విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలు చేయాలి

## ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర




నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలు చేయాలని చెడు వ్యసనాల వైపు పరుగులు తీయకుండా ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలను సాగించాలని ప్రముఖ సైకాలజిస్టు, మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర విద్యార్థులకు సూచించారు. సోమవారం తెలంగాణ గుర్తింపు పొందిన అపర్డబుల్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్, చింతల్లోని శ్రీ ఆద్య అకాడమీలు సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ శిక్షణను ఏర్పాటు చేశారు. గాజులరామారంలోని ఎస్జి కన్వెన్షన్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుధీర్ సంద్రతో పాటు సూరారం కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్రెడ్డి, జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, మండల విద్యాధికారి జెమిని కుమారి లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల పలు అంశాలపై అవగాహన కల్పించారు. 55 పాఠశాల లకు చెందిన సుమారు 2200 మంది పదవతరగతి విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ సంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో తల్లిదండ్రులు, గురువులు, సైనికులు, రైతులను మాత్రమే నిజమై హీరోలుగా గుర్తించి గౌరవించాలన్నారు. సినిమాలలో నటించే హీరోలను తమ జీవితాలకు ఆదర్శంగా తీసుకోవద్దని సూచించారు. చెడువ్యసనాలకు లోనుకాకుండా ముందుకు వెళ్ళినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకు ంటామని తెలిపారు. పదవతరగతి, ఇంటర్మీడియెట్ కలిపి మూడు సంవత్సరాలు కష్టపడి చదువుతూ భవిష్యత్తుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటే ఇక జీవితంలో మిమ్మల్ని ఎవరూ ఆపలేరన్నారు. జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ మత్తుపానీయాలు, డ్రగ్స్ మహమ్మారిలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు. తరగతిలో ఉత్తమ విద్యార్థి అంటే అందరికి కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవడమే కాదనీ, అన్ని కోణాల్లో విశ్లేషించుకునే శక్తిని పెంపొందించుకున్నవారే ఉత్తములని తెలిపారు. లక్ష్యాన్ని నిర్ధారించుకొని దానిని సాధించుకునేందుకు ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి జెమిని కుమారి మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించడం హర్షనీయమని నిర్వహకులను అభినందించారు. కుత్బుల్లాపూర్లో ఉత్తమ ఫలితాలను సాధించి మేడ్చల్ జిల్లాలోనే ఆదర్శవంతంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ మెడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్రెడ్డి, ఉపాధ్యాక్షులు బిర్రు ఆంజనేయులు, శ్రీ ఆద్య అకాడమీ కరస్పాండెంట్ విశ్వనాథ్ చారి, ట్రపస చైర్మన్ కోల వెంకటేశ్, అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, కార్యనిర్వాహక కార్యదర్శి మధుకుమార్, కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రోగుల పట్ల దాతృత్వాన్ని చాటుకున్న రోగి సహాయతా ట్రస్ట్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి సహాయతా ట్రస్టు ప్రతినిధులు సోమవారం తమ దాతృఎత్వాన్ని చాటుకున్నారు. హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ రాజేందన్రాథ్, ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన, గైనిక్ హెచ్ ఓ డి సూర్యశ్రీ లకు రోగుల సహాయార్థం పీటల్ హృఎదయ స్పందనలను పరిశీలించే డాక్టర్ మిషన్స్ 3 ,టీ ప్లాస్కు, దుప్పట్లు అందజేశారు. గతంలో కరోనా సమయంలో ఎన్90 మాస్కులు, వైద్యులకు భోజనం వంటివి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి సంవత్సరం వేసవిలో రోగుల సహాయార్థం మజ్జిగను పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతిని.



దులు రంజన్ బెన్, దినేష్ సురాన, సునీత ,గీతా బెన్, గీతాసురాన ,దిలీప్ బాయ్, వైద్యులు మాధవి, సరిత ,మమత ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# డాడీరోడ్ క్యూఆర్ డెక్కల్ను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మలోనే నూతనంగా ఏర్పాటు చేసిన డాడీరోడ్ క్యూఆర్ డెక్కల్ ను సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలు వారి వాహనాలకు సేఫ్టీ కొరకు క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి యాదవ్, ఆనంద్ కుమార్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు చూపిన మార్గం ఆచరణీయం

## -కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :ఏసుక్రీస్తు బోధనలు, ఆయన చూపిన మార్గం అనుస రణీయం, ఆచరణీయమని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని పవర్ చర్చిలో నిర్వహిం చిన సెమీ క్రిస్మస్ వేడుకలో ఆమె ముఖ్య అతిథిగా హజరై నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు తినిపించి వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడు తూ... ఏసుప్రభువు అందచేసిన సందేశం ప్రకారం మన మందరం శాంతియుత వాతావ రణంలో కలిసి మెలిసి ఆనందమయమైన మంచి జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా మాదరిగానే, ఈ సంవత్సరం కూడా క్రిస్మస్ పండుగను అందరూ కలిసి మెలిసి ఆనందంగా జరువుకోవాల న్నారు. ఏసుక్రీస్తు వుట్టిన రోజును క్రైస్తవులు క్రిస్మస్ పండుగ చేసుకుంటారని, క్రైస్తవులకు ఇది చాలా ముఖ్యమైన పండుగ అన్నారు.ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా జరువుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైనదన్నారు. ఏసు జన్మించి ఇప్పటికి 2 వేల సంవత్సరాలు దాటిపోయినా ఆయనను కరుణామయుడిగా, దయా మూర్తిగా భావించి నిత్యం ప్రార్ధన చేస్తుంటారని ఆమె తెలిపారు.

# బాక్స్ డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి

## -కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బాక్స్ డ్రైనేజీ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సంబం ధిత అధికారులకు సూచిం చారు. సోమవారం ఆమె డివిజన్ పరిధిలోని జే కే కాలనీ,దీన్ దయాళ్ నగర్ లలో అధికా రులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జీకే కాలనీలో చేపడుతున్న వివిధ అభివృఎద్ధి పనులను ఆమె పరిశీలించారు. బాక్స్ డ్రైనేజీ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, కొత్త బాక్స్ డ్రైనేజీ ప్రపోజల్స్ పెట్టాలని ఆమె అధికారులకు సూచించారు. అలాగే, వెస్ట్ దీన్ దయాళ్ నగర్ లో షట్టర్ (వాల్వ్) పని చేయక పోవడం వల్ల నీటి సమస్య నెలకొందని, ఈ సమస్యను స్థానికులు, కార్పొరేటర్ దృఎష్టికి తీసుకుని వచ్చారు. దీనికి వెంటనే స్పందించి న కార్పొరేటర్, జలమండలి మేనేజర్ కృఎష్ణ ప్రసాద్ తో మాట్లాడి వెంటనే వాల్వ్ మరమ్మ త్తు చేయించి, నీటి సరఫరా పునరుద్ధరించడం తో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ కు, అధికారులకు కృఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి నాయకులు సాయిసురేష్, శ్రీకాంత్, గోపాల్, జగదీష్ చారీ, శివ, స్థానికులు నవీన్,లత, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్పస్వామి వార్షికోత్సవ మహోత్సవమును జయప్రదం చేయండి

### - ఆలయ కమిటీ అధ్యక్ష్యులు లక్ష్మణ్ గౌడ్ విజ్ఞప్తి

ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. బోరబండ డివిజన్ సైట్ 2లో గల శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో నేటి నుండి నిర్వహించనున్న 16వ వార్షికోత్సవ మండల పూజా మహోత్సవములో అయ్యప్పస్వాములు, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్ష్యులు లక్ష్మణ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆలయ కమిటీ కార్యాలయంలో సోమవారం లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ 24 నుండి 26వ తేది వరకు జరగనున్న వార్షిక ఉత్సవాల్లో సుప్రభాత సేవ , గణపతి హోమం, అయ్యప్పస్వామికి అభిషేకం, లక్ష పుష్పార్చన, 108 కలశాలతో రుద్రాభిషేకం, 18 కలశాలతో మహాపడి పూజ నిర్వహించడంతో పాటు మధ్యానం భిక్ష, రాత్రి అల్పాహారం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అలాగే మాజీ కార్పొ రేటర్ వనజ లక్ష్మణ్ గౌడ్ హాజరవుతారని తెలియజేస్తు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని లక్ష్మణ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

### తిరుపతిలోని శ్రీగోవిందురాజుల పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

### నిర్వహించిన జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ కుటుంబ సమేతంగా తిరుపతి తిరుమలలోని కళియుగ దైవం శ్రీవేంకటేశ్వరుడు, శ్రీపద్మావతి, శ్రీఅలివేలు మంగా,శ్రీగోవిందరాజులు,అరుణాచలం,గోల్డన్ టెంపుల్,కాణిపాకం గణపతి పుణ్య క్షేత్రాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వర్కల సత్యనారాయణ ప్రత్యేకంగా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్,రాష్ట్ర కార్యవర్గం ప్రతినిధులు,హైదరాబాద్ జిల్లా కార్యవర్గ ప్రతినిధులందరు ఆయురారోగ్యాలతో,ఆనందంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. వచ్చే నూతన సంవత్సరం నాల్గవ తరగతి ఉద్యోగులందరు సుఖ,శాం తులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఉద్యోగుల పెండింగ్ సమస్యలుకూడా త్వరగా పరిష్కారం కావాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ఆయన చెప్పారు.

# పీజేఆర్ 17వ వర్ధంతి సభకు అతిథులను ఆహ్వానించిన విజయారెడ్డి





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మాజీ సి.ఎల్. పి నాయకులు కీ.శే. పి. జనార్దన్ రెడ్డి 17వ వర్ధంతి ఈనెల 28 తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపా దాస్ మున్షి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తో పాటు ప్రముఖులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ పి విజయ రెడ్డి ఆహ్వానించారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంతపురి కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సోమ వారం స్థానిక కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలమండ లి మేనేజర్ నవీన్, కాంగ్రెస్ నాయకులు నోరి. సత్యమూర్తి, కిషోర్, కాలనీ వాసులు యాద గిరి, సూర్యనారాయణ, వెంకటస్వామి, సోమ య్య,శ్రీనివాస్, సౌమ్య,రాము, శోభారాణి,సుజాత,వనిత,ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సారంగీ ఫిలిం అవార్డ్స్ 2024 వేడుక

▶▶ రవీంద్రభారతిలో తారల తళుకులు ▶▶ అలరించిన కళా ప్రదర్శనలు

ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :“సారంగీ ఫిలిం అవార్డ్స్ 2024” అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. సారంగి సంస్థ అధ్యక్షుడు ఖాజా ఆఫ్రిది ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సినీ దర్శకుడు వేణు ఊడుగుల, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, నంది అవార్డు గ్రహీత %ట% సినీ విమర్శకుడు పొన్నం రవి చంద్ర, నీహారిక రెడ్డి, శ్రీవికాస్, హరి ప్రసాద్, జయంత్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సారంగి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాజా ఆఫ్రీది అధ్యక్షతన జరిగిన సభలో సినీదర్శకుడు వేణు ఉడుగుల మాట్లాడుతూ.. నటీనటుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయం అని చెప్పారు. సారంగి ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొనడం అనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వాలు చేయాల్సిన పని సారంగి సంస్థ చేయడం గొప్ప విషయం అన్నారు. అనంతరం పురస్కార గ్రహీతలను అభినందించారు. మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యంత సంక్లిష్టమైన వృత్తుల్లో ఒకటి రాజకీయం, రెండోది సినిమా అని అన్నారు. ఈ రెండు రంగాలు కూడా ప్రజలతో ముడిపడి ఉన్నవే అన్నారు. మనకు పెద్ద డ్రీమ్ సినిమా.. వేలాది సంవత్సరాల నుంచి నేలపై ఎన్ని కళలున్నా.. సినిమా ఆ కళలపై రారాజుగా నిలిచిందని సాంస్కృతిక శాఖ సంచాల కుడు మామిడి హరికృష్ణ అన్నారు. పురస్కార గ్రహీతలు.. నటుడు చైతన్య రావు (ఉత్తమ నటుడు), భావన ( ఉత్తమ నటి), వేణు ఎల్దండి ( ఉత్తమ దర్శకుడు, బలగం), సినీ గేయరచయిత కాసర్ల శ్యామ్ (ఉత్తమ గేయ రచయిత), చరణ్ అర్జున్ ( ఉత్తమ సంగీత దర్శకుడు, విమానం సినిమా), రఘురాం (ఉత్తమ గాయకుడు), జబర్దస్త్ ఫేం రచ్చరవి (ఉత్తమ హాస్యనటుడు), అక్షర కుమార్ (ఉత్తమ తొలి సినిమా దర్శకుడు షరతులు వర్తిస్తాయి), హరీష్ (పీఆర్వో ), దర్శకురాలు మంజుల (ఉత్తమ దర్శకురాలు), మైమ్ మధు (ఉత్తమ సహాయ నటుడు), సినీ విశ్లేషకుడు సంజయ్ కిషోర్ (ఉత్తమ రచయిత), గాయని లగ్గం ఫేం వీహా (ఉత్తమ గాయని), సినిటేరియా ఎండీ వెంకటేశ్వర్లు బులిమోని (ఉత్తమ ఫిలిం బ్రాండింగ్), సర్కార్ నౌకరీ ఫేం శేఖర్ ( ఉత్తమ సినిమాటోగ్రఫీ) తో పాటు మరికొందరికీ పురస్కారాలను ప్రదానం చేశారు. పొన్నం రవి చంద్ర, నిహారిక, జయంత్రెడ్డి, హరిప్రసాద్, అనిత పాల్గొన్నారు.




# అంబేద్కర్ వర్సిటీలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు




హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి: డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయలో క్రిస్మస్ సంభరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణిబీ రిజిస్ట్రార్ డా.ఎల్వీకే రెడ్డి ఇంచార్జ్ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.ఐ.ఆనంద్ పవర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి మాట్లాడుతూ మతాలపైన విశ్వాసం ఉన్నా లేకున్నా ఇతరుల అభిప్రాయాలను తప్పకుండా గౌరవించాలని పేర్కొన్నారు. మనుషులను మనుషులుగా గౌరవించడం ముఖ్యమని అన్ని మతాలు చెప్పుతాయని ఆ విధంగా ప్రతి ఒక్కరూ మసులుకోవాలని సూచిస్తూ క్రిస్టియన్ ఉద్యోగులందరికే శుభాకాంక్షాలు చెప్పారు . కార్యక్రమంలో డా. రవీంద్రనాథ్ సోలమన్, ప్రొ.జి.మేరీ సునంద, డా. ఉదయిని , దివాకర్, ధర్మ కళ్యాణ్, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్‌పై జాతీయ బాలల హక్కుల సంరక్షణ కమిషన్‌కు ఫిర్యాధు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హీరో అల్లు అర్జున్ నిర్లక్ష్యం కారణంగా బాలల హక్కులతో పాటు వారి సంక్షేమం ప్రమాదంలో పడిందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ బాలల హక్కుల సంరక్షణ కమిషన్ కు బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈమేరకు సోమవారం న్యూఢిల్లీ జనపథ్ లోని ఎన్ సి పి సి ఆర్ కార్యాలయంలో సభ్య కార్యదర్శిని కలిసి సంధ్య థియేటర్ ఘటనపై ఫిర్యాధు చేశారు.అనంతరం తెలంగాణ భవన్లో మీడియా రాచాల మాట్లాడారు.డిసెంబర్ 4, 2024న హైదరాబాద్‌లోని సంధ్యా థియేటర్‌లో జరిగిన పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ యాజమాన్యం, చిత్ర యూనిట్ తీవ్ర నిర్లక్ష్యం మరియు హీరో దుష్ప్రవర్తన కారణంగా ఒక మహిళ చనిపోవడంతో పాటు ఆమె 8 ఏళ్ల కుమారుడు మాస్టర్ శ్రీ తేజ్ తీవ్రంగా గాయపడ్డారని అవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్శనలకు వ్యతిరేకంగా పోలీసు ముందస్తు హెచ్చరిక హెచ్చరించినప్పటికీ నటుడు అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌ని సందర్శించడంతో అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు.థియేటర్ మేనేజ్‌మెంట్ తగిన భద్రతను కల్పించడంలో, ప్రేక్షకుల కదలికలను నియంత్రించడంలో తగిన అత్యవసర వైద్య సహాయాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైందని, ఇది తొక్కిసలాటకు దారి తీసిందన్నారు. మృతురాలు మొగుడంపల్లి రేవతి, 8 ఏళ్ల కుమారుడు మాస్టర్ శ్రీ తేజ్ తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని కిమ్స్ కడిల్స్ హాస్పిటల్‌లో మెకానికల్ వెంటిలేషన్‌లో ఉన్నాడని, తీవ్రమైన హైపోక్సియా మరియు మెదడు దెబ్బ తినడంతో అతని మనుగడపై తీవ్రమైన ఆందోళనలను పెంచుతుం దన్నారు. ఆర్టికల్ 21 పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని అన్నారు.

అత్యవసర సంసిద్ధతను నిర్ధారించడంలో థియేటర్ మరియు ఈవెంట్ నిర్వా హకులు విఫలమయ్యారని అన్నారు.ఈవెంట్ నిర్వాహకులు, థియేటర్ మేనేజ్ మెంట్ మరియు నటుడు అల్లు అర్జున్ ప్రజల భద్రతకు భరోసా ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఉల్లంఘనలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.మాస్టర్ శ్రీ తేజ్ యొక్క చికిత్స మరియు పునరావాసం కోసం తక్షణ ఆర్థిక మరియు వైద్య సహాయం కోసం ఏర్పాట్లు చేయడంతో పాటు అత్యున్నత స్థాయి సంరక్షణను నిర్ధారించాలని కోరారు.పబ్లిక్ ఈవెంట్‌ల సమయంలో భద్రత ప్రోటోకాల్‌ల గురించి పిల్లలకు మరియు వారి కుటుంబాలకు అవగాహన కల్పించడానికి దేశవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభించాలన్నారు.ఈ విషాద సంఘటన బహిరంగ కార్యక్రమాల సమయంలో బాలల హక్కులు మరియు భద్రతను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతుందని, మాస్టర్ శ్రీ తేజ్ మరియు అతని కుటుంబానికి న్యాయం జరిగేలా మరియు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేలా గౌరవనీయమైన కమిషన్ జోక్యం చేసుకోవాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు ఆనంతుల రామ్మూర్తి గౌడ్, బడేసాబ్,రాఘువేందర్ గౌడ్, మహేందర్ నాయుడు, గౌతమ్ శంకర్ గౌడ్,దేవర శివ తదితరులు పాల్గొన్నారు.

# పలు వరల్డ్ రికార్డులు సాధించిన కలనరీ అకాడమీ ఆఫ్ ఇండియా మరో రికార్డు సాధించనుంది




సోమాజిగూడ./మేజర్ న్యూస్ : క్రిస్మస్ సందర్భంగా... ప్రపంచంలోనే అతిపెద్ద చెస్ బోర్డును తయారు చేసింది. ఈ ఏడాది చెస్ ప్రపంచ రికార్డు ఇండియా సాధించడం స్ఫూర్తిగా తీసుకొని కేకుతో దీనిని తయారు చేశారు. 16 అడుగుల వెడల్పు 16 అడుగుల పొడవు 256 చదరపు అడుగుల విస్తీర్ణంలో దీన్ని తయారు చేశారు. దాదాపు వారం రోజులపాటు కాలనరీ అకాడమీ ఆఫ్ ఇండియా చెప్పు అక్షయ కులకర్ణి ఆధ్వర్యంలో 25 మంది వారం రోజుల పాటు శ్రమించి దేనిని తయారు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలా కిష్టా రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశం అకాడమీ చైర్మన్ సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. కేక్ తో అతిపెద్ద చెస్ బోర్డు తయారు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలా కిష్టా రెడ్డి అన్నారు. ఇలాంటి రికార్డులు అకాడమీ మరిన్ని సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఏడాది ఓ కొత్త రికార్డు సాధించాలనే ఉద్దేశంతో ఇలాంటి ప్రయోగాలు చేస్తున్నట్లు కళనరీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ సుధాకర్ రావు తెలిపారు. ఇప్పటికే ఐదు వరల్డ్ రికార్డులు సాధించామని ఇది ఆరో రికార్డు అని ఆయన వివరించారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
24 డిసెంబర్ 2024

# వీరభద్రీయులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందేందుకు కృషి చేస్తా

## కటపల్లి రాజేశ్వర్‌రావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ వీరభద్రీయ వీరముష్ఠి కేంద్ర సంఘం ఆద్వర్యంలో జాతీయ వీరభద్రీయ వీరముష్టి సంఘం నూతన రిజిస్ట్రేషన్ పాత్రాని జాతీయ అధ్యక్షులు కటపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించి మాట్లాడుతూ ఈ యొక్క జాతియ రిజిస్ట్రేషన్ కొరకు ఎంతో కష్ట పడి ఢిల్లీకి వెళ్లి అక్కడ అధికారులతో మాట్లాడి ఘన విజయం సాధించి రిజిస్ట్రేషన్ పాత్రని మనకు అందజేసిన కటపల్లి ఎల్లేష్ (ప్రెస్)కు,చెవ్వ చిత్తరంజన్‌కు జాతీయ సంఘం, కేంద్ర సంఘం తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అదే విధంగా మా కుల సభ్యులు రాష్టంతో పాటు ఇతర రాష్ట్రాల సభ్యులకు సహాయ సహకారాలు అందించడమే కాక ప్రభుత్వం తరపున అన్ని పథకాలు విద్యా, వైద్యం అందేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం అధ్యక్షులు కటపల్లి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి చెవ్వ కొండయ్య, కోశాధికారి కటపల్లి రవి కుమార్, జాతీయ సంఘం కార్యదర్శి పొన్నల శివరాజ్, కోశాధికారి కటపల్లి గండిస్వామి, ట్రాస్ట్ వైస్ చైర్మన్ చెవ్వ విజయ్ చందర్ , సంఘాల ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా టి.ఎన్.జి.ఓ.స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గన్‌ఫౌండ్రిలోని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సోమవారం సాయంత్రం టిఎన్‌జిఓ స్కూల్ ఏడ్యుకేషన్ హైదరాబాద్ జిల్లా యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం. భాస్కర్‌ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగింది. ఈ వేడుకలను ముఖ్య అతిథిగా ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమీషనర్ జూపల్లి నర్సింగ్‌రావు పాల్గొని క్రిస్మస్ వేడుకల కేక్‌ను కట్‌చేసి, అందరికి క్రిస్మస్ పండుగ శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కె.ఆర్.రాజ్‌కుమార్.ఎం. భాస్కర్‌లు కల్పి ప్రత్యేకంగా శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి క్రిస్మస్ వేడుకల శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ప్రతినిధులు జయంతి రెడ్డి,ఫెరోజ్ అహ్మద్,ముజాహిద్ అలీ,ఠాకూర్,మోహియునుద్దీన్,ఫోరం నేతలు దేవేందర్, యూసుఫ్ పాష,రమేష్,సూర్య,మీర్జా,సుదర్శన్,శివా, అరుణ, లావణ్య,జేమ్స్, డేవిడ్,రథన్,రాకేష్, రాణి, రేణుక,సునీల్, అనురాధ, విజయ లక్ష్మి,ప్రవీణా, సుగుణారెడ్డి,జాకీర్,కృష్ణ,అనిల్,సౌంజన్య తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో గంజాయి పట్టుకున్న శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు



చందానగర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలిలో భారీ ఎత్తున గంజాయిని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు .హైదరాబాద్ జియాగూడకు చెందిన శ్రీకాంత్ (25) బీదర్ నుంచి నగరానికి గంజాయిని తరలిస్తున్నాడన్న పక్కా సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు గోపన్ పల్లిలో అదువులోకి తీసుకున్నారు. బీదర్ లో గంజాయిని కొనుగోలు చేసి నగరానికి తీసుకువస్తున్న క్రమంలో శ్రీకాంత్ ను అదువులోకి తీసుకున్నారు. నిందితుడు నుండి 9.3 కేజీల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# 27న అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర సదస్సు

## ఎంపి ఈటలకు ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి కొత్తపేటలోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌లో జరుగనున్న అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు కౌలె జగన్నాదం తెలిపారు. 27వ తేదీ ఉదయం 10గంటల నుండి సాయంత్రం వరకు జరుగనున్న ఈ సదస్సుకు విశ్వకర్మలు, యువత, విద్యార్ధి, మేదావులు హాజరు కావాలని మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం కోరారు. ఈ మేరకు మహాసభ ప్రతినిధులతో కలిసి ఆయన ఎంపి ఈటెల రాజేందర్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు.

# రేవతి కుటుంబానికి అండగా కదిలిన వైశ్య సమాజం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సంధ్య థియేటర్ ఘటనలో మరణించిన రేవతి కుటుంబానికి వైశ్య సమాజం అండగా నిలుస్తుందని వి బి జి వ్యవస్థాపకులు మడిపడిగే రాజు అన్నారు. సోమవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు రేవతి భర్త భాస్కర్ ను కలిసి తమకు తోచిన ఆర్ధిక సహాయాన్ని అందజేసి భరోసా కల్పించారు. వైశ్యులకు ఎక్కడ ఆపద ఉన్న తాము అండగా నిలుస్తామని అధినేత బండారు సుబ్బారావు పేర్కొన్నారు. కాశి ,ఇమ్మడి రమేష్, రామ సత్యనారాయణ , ఆలపాటి శ్రీధర్, పబ్బతి రవి, కొల్లిపర రవి, నరేష్ ,డాక్టర్ శ్రీకాంత్, చీకోటి దయాకర్ తదితరులు రేవతి కుటుంబానికి సహాయం అందించారు. ఈ సందర్భంగా రేవతి కుటుంబానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా...ఎల్లమ్మ కల్యాణం




మల్కాజిగిరి,మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ నల్లపోచ మ్మ దేవాలయంలో ఎల్లమ్మ కల్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమా నికి వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి హజరైనారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి దీవెనలు తీసుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ను శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరికి దైవ భక్తితో పాటు దేశభక్తి, ఆధ్యాత్మిక చింతన ఉండాలన్నారు. భక్తిమార్గం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, సకల సౌభాగ్యాలు కలుగుతాయన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండా లని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గోపాలకృష్ణ యాద వ్, వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు



# హైదరాబాద్‌లో వెల్నెస్-సెంట్రిక్ కో-వర్కింగ్ స్పేస్ ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వెల్వర్క్, భారతదేశంలో తొలి వెల్నెస్-సెంట్రిక్ కో-వర్కింగ్ స్పేస్గా, వృాఎత్తిపరులకు ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన పని వాతావరణాన్ని అందిస్తోంది. యోగా సెషన్లు, వ్యక్తిగత కౌన్సెలింగ్, మరియు ఒత్తిడి, ఆందోళన తగ్గించే వరా ప్లతో ఇక్కడ పనితో పాటు శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.ఇంటీరియర్లు పచ్చదనంతో, సౌకర్యవంతమైన ఫర్నిచర్తో రూపొందించబడి, శాంతి మరియు ఉత్పాదకతను పెంచుతాయి. ఎంపీయం గ్రూప్ 1985 నుండి నిర్మాణ రంగంలో నాణ్యతకు గుర్తింపు పొందింది. గిరీష్ మల్వానీ నాయకత్వంలో 30కి పైగా ప్రాజెక్టు విజయవంతంగా పూర్తి చేసి, 5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృాఎద్ధి చేసింది.గచ్చిబౌలిలో మొదటి సెంటర్ విజయవంతంగా ప్రారంభించిన తరువాత, వెల్వర్క్ ఇప్పుడు హైదరాబాద్లోని అమీర్పేట్లో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రీస్, కామర్స్ మంత్రిశ్రీధర్ బాబు,తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఐటీ , ఇండస్ట్రీస్ శాఖ జయేశ్ రంజన్ హాజరైనారు వసవి ఎంపీయం గ్రాండ్ భవనంలో, ఇది 5,50,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడింది. అమీర్పేట్ మెట్రో జంక్షన్ సమీపంలో ఉన్న ఈ కార్యాలయం 370 సీట్లు కలిగి ఉంది. ఈ భవనంలో 250కి పైగా కార్యాలయాలు మరియు రిలయన్స్, టాటా వెస్ట్సైడ్ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి.

## ముగిసిన టిఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో

# బి.స్వామినాథన్ క్రికెట్ టోర్నమెంట్ ఆటల పోటీలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: టి.ఎన్.జి.ఓ. రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీల ఆదేశాలమేరకు హైదరాబాద్ యూనియన్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్ ఆధ్వర్యంలో 11వ బి. స్వామినాథన్ క్రికెట్ టోర్నమెంట్ క్రికెట్ కప్ సెమి ఫైనల్స్,ఫైనల్స్ ఆటల పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్యదర్శి జి. ప్రభాకర్,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ కోశాధికారి సయ్యద్ అసదుద్దీన్,కేంద్ర సంఘం తరపున బి. శంకర్,జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,సభ్యులు కె. శ్రీనివాస్,ఖాలీద్,వైదిక్ ,ముఖీమ్ ఖురేషి,ఈ.ఎన్.టి. యూనిట్ రాజు, మహ్మద్ వహీద్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. చివరి రోజు సెమి ఫైనల్సలో సివిల్ సప్లయిస్ జట్టుపై యూత్ ఫోర్స్ జట్టు విజయం సాధించి, ఫైనల్స్‌లో,సెంట్రల్ లైబ్రరీపై విజయ ఢంకా మ్రోగించి, స్వామినాథన్ మెమోరియల్ కప్‌ను కైవసం చేసుకుంది. .

# జనవరి 1న వైభవంగా "విశ్వ కళ్యాణ మహొత్సవం..



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : విశ్వ విరాట్ విశ్వకర్మ పరమేశ్వరులు విశ్వ సృష్టి కర్త వారి విశిష్టతను విశ్వవ్యాప్తం చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, సహస్ర మహొత్సవ సామ్రాట్ శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వారి సారథ్యంలో విశ్వ కళ్యాణ మహొత్సవాన్ని 2025 జనవరి 1న వరంగల్ జిల్లా కేంద్రంలో గల భద్రకాళీ మాత ఆలయ సమీపానగల శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య తెలియజేసారు. పంచ వేదాలు, ఉపనిషత్తుల సారాంశ ఆధారంగా సమస్త మానవాళితో పాటు సృష్టిలోని అన్ని జీవ, నిర్జీవ రాశులను, పంచభూతములను, సమస్త దేవతలను, అండ, పిండ, అఖిలాండకోటి బ్రహ్మాండన్నంతయునూ, సృష్టించిన వారు విరాట్ విశ్వకర్మ పరమేశ్వరుల వారు ఇట్టి సత్యత్వాన్ని ప్రపంచంలోని అన్ని జాతులు, అన్ని మతాలవారు, సమస్త మానవాళి తెలుసుకోవలసిన అవసరం ఎంతో ఉందని డా. శాంతి కృష్ణ ఆచార్య అన్నారు. మానవ నాగరికత మొదలైన నాటి నుంచి నేటి వరకు విశ్వకర్మజాతీయులు జన జీవన విధానాలకు అందిస్తున్న అనేక రకాల సేవలను మరింత బలోపేతంచేసి మానవ మనుగడకు మార్గదర్శకమైన విశ్వకర్మలకు పూర్వ వైభవం తెచ్చే విధంగా వారికి మనోధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం కోసం... మహొన్నతమైన ఈ "విశ్వ కళ్యాణ మహొత్సవాన్ని" జనవరి 1, 2025 రోజున వరంగల్ లోని భద్రకాళీ మాత ఆలయ సమీపానగల శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయ ప్రాంగణములో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. లోక కళ్యాణార్థం... ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ... అన్ని దేశాల ప్రజలు విభేదాలు విస్మరించి ఒకరిపై ఒకరు పరస్పర అభిమానాలతో, అన్యోన్యతతో, సమైక్యతతో సమస్త జనులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సత్ సంకల్పంతో విశ్వ సృష్టికర్త విరాట్ విశ్వకర్మ పరమేశ్వరులవారిని ధ్యానిస్తూ వేద పండితులు, దేవ బ్రాహ్మణులైన విశ్వబ్రాహ్మణ పండితోత్తముల నేతృత్వంలో ఈ విశ్వ కళ్యాణ మహొత్సవాలను.. మహా వైభవంగా జరిపించబోతున్నట్లు ఆయన తెలిపారుఈ మహొత్సవాలకు తెలంగాణ రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు, గౌరవ శాసన మండలి సభ్యులు, గౌరవ శాసనసభ్యులు, గౌరవ పార్లమెంటు సభ్యులను ఆహ్వానించనున్నట్లు అలాగే మన దేశంతో పాటు అనేక దేశాల నుండి రాష్ట్రస్థాయి మొదలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు, ప్రపంచంలోని అనేక దేశాల ప్రతినిధులు హాజరవనున్నట్లు డా. శాంతి కృష్ణ ఆచార్య తెలియజేశారు.విశ్వ కళ్యాణ మహొత్సవాన్ని ప్రత్యక్షంగానే కాకుండా అంతర్జాలంద్వారా వేలాదిగా అనేక దేశాల ప్రజలు తిలకించుటకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేయనున్నట్లు, అంతర్జాతీయ విశ్వబ్రాహ్మణ వేద పండితపురోహితులు శాస్త్రోత్తంగా నిర్వహించనున్న ఈ మహొత్సవాలను ప్రజలంతా తిలకించి తరించాలని ఆయన కోరారు.ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య

# శ్రేయాస్‌కు మహా కుంభ మేళా ప్రకటనల హక్కులు

## - 50 కోట్ల మంది భక్తులతో కనెక్ట్ అయ్యే అవకాశం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సేల్స్, మార్కెటింగ్ రంగంలో ఉన్న హైదరాబాద్ కంపెనీ శ్రేయాస్ మీడియా మహా కుంభ మేళా-2025 ప్రత్యేక ప్రకటనల హక్కులను పొందినట్లు ప్రకటించింది. 2025 జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేదికైంది. ఆధ్యశ్రీ ఇన్ఫోటైన్‌మెంట్‌లో భాగమైన శ్రేయాస్ మీడియా ప్రపంచంలోని అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంలో వెండింగ్ జోన్‌లు, అమ్యూజ్‌మెంట్ జోన్, ఫుడ్ కోర్ట్‌తో సహా పలు ఇతర కార్యకలాపాల హక్కులను సైతం దక్కించుకుంది. రూ.6,300 కోట్ల అంచనా బడ్జెట్‌తో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించనున్న మహా కుంభమేళా-2025 ప్రపంచ వ్యాప్తంగా 50 కోట్ల మంది భక్తులను ఆకర్షిస్తుందని భావిస్తున్నారు. 4,000 హెక్టార్ల విస్తీర్ణంలో జరిగే ఈ మెగా ఈవెంట్ భారత చరిత్రలో అత్యంత గొప్ప కుంభ మేళా అవుతుంది. భారతీయ కంపెనీలు కుంభ మేళా సందర్భంగా ప్రకటనలు, బ్రాండింగ్‌కు సుమారు రూ.3,000 కోట్లు వెచ్చించే అవకాశం ఉంది. వ్యవస్థాపకుడు, చైర్మన్ జి.శ్రీనివాస్ రావు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ఆవిష్కరణలు, మార్కెట్ డైనమిక్స్‌పై లోతైన అవగాహన ద్వారా మీడియా, ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగాన్ని విప్లవాత్మకంగా మార్చిన శ్రేయాస్ మీడియా.. మహా కుంభ మేళా వేదికగా బ్రాండ్లను కోట్లాది మందికి చేర్చడానికి సంస్థ తనకున్న అపార అనుభవం, అసమానమైన నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటుందని తెలిపింది.



'మహా కుంభ మేళా 2025 ఆధ్యాత్మికత, వాణిజ్యాన్ని ఏకం చేసే ఒక గొప్ప కార్యక్రమం. మా నైపుణ్యాన్ని సమలేఖనం చేయడం ద్వారా విస్తారమైన, విభిన్న ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడానికి బ్రాండ్‌లకు అసమానమైన అవకాశాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రకటనలకు మించిన పాత్ర పోషిస్తాం. కోట్లాది మంది వినియోగదార్లకు చేరుకునేలా క్లయింట్ల అవసరాలకు తగ్గట్టుగా పెట్టుబడిపై రాబడిని పెంచే విధంగా రూపొందించిన వ్యూహాలను అమలు చేస్తాం' అని శ్రీనివాస్ వివరించారు. బ్రాండ్స్, వారి లక్ష్య ప్రేక్షకుల మధ్య బలమైన, ప్రత్యక్ష అనుబంధాన్ని నిర్మించడంలో శ్రేయాస్‌కు అపార నైపుణ్యం ఉందని శ్రీనివాస్ రావు తెలిపారు. 'మహా కుంభ మేళాలో అత్యంత ప్రభావవంతంగా కస్టమైజ్డ్ ఆన్-గ్రౌండ్ మార్కెటింగ్ సొల్యూషన్స్‌ను రూపొందిస్తాం. హై-విజిబిలిటీ అడ్వర్టైజింగ్ స్పాట్స్ మొదలుకుని ఇంటరాక్టివ్ యాక్టివిటీ జోన్స్, పార్కింగ్ జోన్స్‌లో బ్రాండ్స్ ప్రకటనలు కోట్లాది మందికి గుర్తుండిపోయేలా మా ప్రయత్నాలు ఉంటాయి' అని అన్నారు. 2005లో అడ్వర్టైజింగ్ ఏజెన్సీగా ప్రారంభమైన శ్రేయాస్ మీడియా 50కి పైగా బ్రాండ్స్‌ను నిర్మించింది.

# గీతం పాలక మండలి సభ్యులుగా ఇద్దరు మహిళా నాయకులు

## స్వాగతించిన గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గాంధీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ (గీతం) పాలక మండలి (గవర్నింగ్ బాడీ) సభ్యులుగా ఇద్దరు ప్రముఖ మహిళా నాయకులు జస్టిస్ కె.విజయలక్ష్మి, పద్మజ చుందూరు చేరినట్టు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ వ్యూహాత్మక చర్య విశ్వవిద్యాలయం యొక్క వైవిధ్యం, మహిళా ప్రాతినిధ్యం, దాని నాయకత్వ నిర్మాణంలో చేర్చడం పట్ల అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతోంది.

జస్టిస్ కె.విజయలక్ష్మి : ప్రముఖ న్యాయమూర్తి

జస్టిస్ కె.విజయలక్ష్మి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హైకోర్టులలో న్యాయమూర్తిగా పనిచేసిన అనుభవంతో గీతం పాలక మండలిలో చేరారు. ఆమె విశిష్టమైన కెరీర్ లో రెండు రాష్ట్రాలలో ప్రభుత్వ న్యాయవాదిగా కూడా సేవలందించారు. మధ్యవర్తిత్వ వ్యవహారాలలో నిపుణురాలిగా ప్రసిద్ధి చెందిన జస్టిస్ లక్ష్మి, తన న్యాయపరమైన చతురతతో విశ్వవిద్యాలయ పాలనను గణనీయంగా మెరుగుపరచగలరని అభిలషిస్తున్నారు.పద్మజ చుందూరు: ఫైనాన్షియల్ సర్వీసెస్ నిపుణురాలు: పద్మజ చుందూరు మనదేశంతో పాటు అమెరికాలో కూడా ఆర్థిక సేవల రంగంలో 37 ఏళ్లకు పైగా విస్తృత అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఎన్ఎస్ డీఎల్, ఇండియన్ బ్యాంక్ వంటి గౌరవప్రదమైన సంస్థలలో క్రియాశీల భూమిక పోషించడంతో పాటు, ఆర్థిక వ్యవహారాలలో వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. డిజిటల్ బ్యాంకింగ్, కార్పొరేట్ గవర్నెన్స్, నాయకత్వంలో ఆమె లోతైన నైపుణ్యం గీతంకు అమూల్యమైనది. జస్టిస్ లక్ష్మి, పద్మజలను పాలక మండలిలో చేర్చుకోవడం గీతం కమ్యూనిటీకి సాధికారత కల్పించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తోంది. వారి నాయకత్వం, అంతర్దృష్టులు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందిని వారి సంబంధిత రంగాలలో రాణించేలా ప్రేరేపిస్తాయని భావిస్తున్నారు. గవర్నింగ్ బాడీ సమావేశంలో కొత్త సభ్యులకు గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ ఘనస్వాగతం పలికారు. 'జస్టిస్ లక్ష్మి, పద్మజలు బోర్డులో ఉండటం గౌరవంగా భావిస్తున్నాం. వారి ఉనికి నిస్సందేహంగా మా విశ్వవిద్యాలయం యొక్క నిర్ణయాత్మక ప్రక్రియను సుసంపన్నం చేస్తుంది. ప్రపంచ స్థాయి విద్యను అందించే మా మిషన్ కు దోహదం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.విభిన్న దృక్కోణాలకు విలువనిచ్చే సమ్మిళిత వాతావరణాన్ని గీతం పెంపొందిస్తున్నందున, ఈ విశిష్ట నాయకుల చేరిక శ్రేష్ఠత వైపు దాని ప్రయాణంలో ఒక మైలురాయిని సూచిస్తోంది.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి 138 డివిజన్‌లోని ఎస్ పీ నగర్ లో వంశీ స్వామి వారి సన్నిధానంలో సోమవారం అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమం భక్తి శ్రద్ధల నడుమ అంగరంగవైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరై మహాపడిపూజలో పాల్గొన్నారు. స్వామియే శరణం అయ్యప్ప...శరణు శరణు అంటూ భక్తుల శరణు ఘోషలతో ఆ ప్రాంతం మార్మో గింది.ఈ సందర్భంగా ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు ఆహుతులను అలరించాయి. అనంతరం నిర్వాహకులు, అయ్యప్ప స్వాము లకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నందికంటి శ్రీధర్ హాజరై అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరికి ఆధ్యా త్మిక చింతన అవశ్యమన్నారు. అయ్యప్ప మండల దీక్ష చేపడుతున్న యువతను సన్మా ర్గంలో తీసుకు వెళుతుందన్నారు. అయ్యప్ప స్వామి దయతో ప్రజలు అందరికీ అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ సంద ర్భంగా కార్యక్రమ నిర్వాహకులకు ఆయన శు భాభినందనలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో అయ్యప్ప స్వాములతో పాటు బీఆర్ఎస్ నాయకులు భాగ్యానంద్ రావు, బాలస్వామి,మదన్, మైనారిటీ నాయకులు ఎంఏ ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో సమస్యలపై కార్పొరేటర్ శ్రవణ్ ఫిర్యాదు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో మల్కాజి గిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ హాజరై వివిధ ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేశారు. సఫిల్ గూడ నుండి నేరేడ్ మెట్ వరకు రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయాలని, ఓల్డ్ నేరేడ్ మెట్ మూడు గుళ్ళు వద్ద ఉన్న అంబేద్కర్ భవన్ లో 2వ అంతస్తు నిర్మించాలన్నారు. ఇదే ప్రాంతంలో అర్ధాంత రంగా నిలిచిన 600 ఎం.ఎం డయా స్టార్మ్ వాటర్ డ్రైన్ ను ఓల్డ్ నేరేడ్ మెట్ వరకు రోడ్డు పొడుగునా పొడిగించాలని, సాయినాథా పురం నుండి ఏఎస్ రావు నగర్ వరకు పోయే దారిలో బి. టీ. రోడ్డు పునరుద్ధరించాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరం కార్పొరేటర్, ఈ.ఈ లక్ష్మణ్, డి.ఈ మహేష్, ఏ.ఈ నవీన్ లను సంబంధిత ప్రాంతాలకు తీసుకుని వెళ్లి ఆయా సమస్యల ను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, త్వర లోనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, నందుయాదవ్, మురళి గౌడ్, సంతోష్, కరెంటు శ్రీను, బళ్లారి అశోక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా..సెమీ క్రిస్మస్ వేడుకలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి ఓల్డ్ సఫిల్ గూడ సమీపంలోని రాక్ చర్చి లో ఆదివారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు అమీనుద్దీన్, గౌలీకర్ దినేష్ కుమార్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

## డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని, అందుకు ఆలయాల సందర్శన ఎంతో అవసరమని జిహెచ్‌ఎమ్‌సి డిప్యూటీ మేయర్ శ్రీ లత శోభన్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు పేర్కొన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని భవాని ఎన్‌క్లేవ్ కాలనీలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ శంఖుస్తాపన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీ లత శోభన్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు హాజరై దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టుపల్లి సంతోష్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు నర్సిరెడ్డి, ట్రెజరర్ తిరుమలేష్, జాయింట్ సెక్రటరీ రమేష్, మాజీ అధ్యక్షులు సంజీవరెడ్డి, భరత్, జైపాల్‌రెడ్డి, సతీష్‌రాజ్, రమేష్, ఆలయ కమిటి అధ్యక్షురాలు స్పందన, బిజెపి నాయకులు పవన్‌రెడ్డి, కిషోర్‌కుమార్ తదితరులుల పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల భవిష్యత్తుకు సంధయ్య మోమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

### చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : పేద విద్యార్థులకు సందయ్య చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయం అని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం ఖాజా గూడా ప్రభుత్వ పాఠశాలలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రవి కుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ పేద ప్రజలకు చేస్తున్న సేవలు అద్భుతమని అన్నారు.



విద్యార్థులు తమకు లభించే సదుపాయాలను అందిపుచ్చుకుని పరీక్షల్లో ఉత్తీర్ణులు అయి తమ కుటుంబం, పాఠశాల, ప్రాంతానికి మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు తాజ్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, నరేందర్ ముదిరాజ్, కృష్ణ, నరేందర్ యాదవ్, హనుమంతు నాయక్, శ్యామ్, రమేష్, అమర్ యాదవ్, సామ్రాట్ గౌడ్ , తిరుపతి, మల్లేష్ , రాజు, నిర్మల , భారతి, కల్పన పాల్గొన్నారు.

## పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. సోమవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సందర్శించారు. ఈ సంధర్బంగా విద్యార్థులు స్కూల్ లో త్రాగునీటి సౌకర్యం సరిగా లేదని, ప్లే గ్రౌండ్, కిచెన్ ను అభివృద్ధి పరచాలని ఎమ్మెల్యేకి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని ఎన్నో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరిచామని అన్నారు. పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్కూల్ లో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరి, మున్సిపల్



చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు వినోద్, రవీందర్, సువర్ణ, చింతల దేవేందర్ యాదవ్, నాయకులు ప్రవీణ్ రావు, పాఠశాల హెచ్ఎం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పర్యటనకు విచ్చేసిన భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మగారిని సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజే శారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ ప్రత్యేకంగా భారత రాష్ట్రపతి గారికి శ్రీకృష్ణుడు మహాభారత యుద్ధభూమిలో తన విశ్వరూపాన్ని ధరించి,అర్జునుడికి భగవద్గీతను బోధిస్తున్న విరాట్ మూర్తి రూపాన్ని ప్రత్యేకంగా బహుకరించారు. ఈ సందర్భంగా హర్యానా రాష్ట్రంలో అంతర్జాతీయ గీతా మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఏత్తున నిర్వహించడం జరిగిందని ఆయన ప్రత్యేకంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మగారికి వివరించారు.

## దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తా

### జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నరసింహా రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వీరన్నగుట్ట శిర్డీ సాయి నగర్ కాలనీలో సోమవారం జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నరసింహా రెడ్డి మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి వీధి వీధినా పర్యటించి, సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆరు నెలల క్రితం ఫిట్ చేసిన ఐఎంఏఎస్టీ పోల్స్ కు లైట్లు మరో వారం రోజుల్లో ఫిట్ చేయిస్తామన్నారు. రామాలయం వద్ద, ఇతర వీధుల్లో కావలసిన స్ట్రీట్ లైట్లు కూడా ఏర్పాటు చేయిస్తామన్నారు. రామాలయం దేవాలయం వద్ద నుండి కింది వరకు ఉన్న వీధులలో సిసి రోడ్డు శాంక్షన్ అయి బడ్జెట్ కు పెండింగ్లో ఉన్నదని, మరి కొద్ది రోజుల్లో రోడ్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. బస్తీ దవాఖాన వద్ద పెండింగ్లో ఉన్న డ్రైనేజ్ లింక్ లైన్ లను, మిగిలి ఉన్న తాగునీటి నాలుగు పైప్లైన్ కూడా శాంక్షన్ చేయించి పూర్తి చేస్తామని చెప్పారు. గత పాలకులు 5 నుంచి 8 సంవత్సరాల వరకు వీరన్న గుట్టలో ఉన్న సమస్యలను ఒకటి కూడా పరిష్కరించలేదని ఆరోపించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కంబాలపల్లి నర్సింహా యాదవ్, సంక్షేమ సభ్యులు కోటయ్య, రవి, మాజీ అధ్యక్షుడు కేకే ఎల్గౌడ్, కాలనీ వాసులు సత్తయ్య, ఎల్లస్వామి, మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి రికార్డు స్థాయిలో దరఖాస్తుల వెల్లువ

### మొత్తం 1637 దరఖాస్తుల్లో 1593 డబుల్‌బెడ్ రూమ్ దరఖాస్తులే



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజలనుంచి స్వీకరించిన ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరివన్ పి. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి 1637 మంది తమ సమస్యల పరిష్కారంకోసం దరఖాస్తు చేసుకున్నారని ఆయన చెప్పారు. వచ్చిన ఆర్జీలను వెంటనే పరిశీలించి, సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,జిల్లా అధికారులు జి. ఆశన్న,డా. జె. వెంకటి. ఇలియాజ్ అహ్మద్, రాజేందర్,శ్రీరామ్,రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీ నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం నాయకులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కాలనీ సంక్షేమ సంఘం నాయకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి,అధ్యక్షులు మొర మల్లారెడ్డి,ఉపాధ్యక్షులు ఎంఎస్ ఎన్ మూర్తీ, రాజయ్య, జయమ్మ,ప్రదాన కార్యదర్శి దేవరాజు.కోశాధికారి అంజయ్య ,సంయుక్తకార్యదర్శి బాలరాజుగౌడ్,శ్రీనివాస్,శ్యామ్ సుందర్,కృష్ణవేణి ,సభ్యులు చారి,శ్రీకాంత్ రెడ్డి,సూజాత,కృష్ణారెడ్డి,రాజు,తదితరులు పాల్గోన్నారు.

# పేదల ఫీజుల దోపిడిని అరికట్టండి

## విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరుకు చెన్నోజు వినతి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో అధికారికంగా గుర్తించబడిన పేదలు తమ బిడ్డలు దోపిడికి గురవుతున్నారని సత్వరమే ఫీజులకు నియంత్రన చట్టం రూపొందించి అమలు చేయాలని ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థల్లో పట్టబద్రులు కనీస వేతనం అందక వెట్టి చాకిరికి గురవుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయని ఇలాంటి విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని కార్పోరేట్ విద్యా నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి ముర ళి, కమిటి సభ్యులు పి. ఎల్ విశ్వేశ్వర్‌రావులను కలిసి చెన్నోజు వినతి పత్రం అందజేశారు. గత నెల హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో గేటు విరిగి బాలుడు చనిపోవడం బాధాకరమని, ప్రభుత్వ పాఠశాల మౌళిక సదుపాయాల కల్పన యుద్ధ ప్రాతిపాదికన అభివృద్ధి చేయాలని కోరారు. ప్రతి ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలో పేదలకు ప్రవేశం ఉండేలా ఏకీకృత విద్యా విధానం రూపొందించాలన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో విద్యార్థుల మరణాలపై కమిటి వేయాలని పెంచిన భోజన ఛార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవని, పునఃపరిశీలన చేయాలని ఈ సందర్భంగా చైర్మన్‌కు ఇచ్చిన వినతి పత్రంలో చెన్నోజు కోరారు.



## క్రైస్తవ మత మార్పిడి మాఫియా కేంద్రాలుగా తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు

- చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్న వి.హెచ్.పి
- టి.జి.ఆర్.జె.సి సెక్రటరీ రమణ కుమార్‌కు రావినూతుల ఫిర్యాదు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలోని రిసెడిన్షియల్ జూనియర్ కళాశాలల కేంద్రంగా నడుస్తున్న క్రైస్తవ మత మార్పిడి మాఫియాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతు సోమవారం టి.జి,ఆర్.జె.సి సెక్రటరీ సిహెచ్. రమణకుమార్‌ను కలిసి విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి డా. రావినూతుల శశిధర్ లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. హనుమకొండ జిల్లా పరిధిలోని హసన్‌పర్తి క ళాశాలలో ప్రిన్సిపల్ ఇందుమతి మత మార్పిడి మాఫియాను కొనసాగిస్తున్నారని, విద్యార్థినులను వేదింపులకు, ప్రలోభాలకు గురి చేసి మతం మారుస్తుందని , బాలికల రెసిడెన్షియల్ కళాశాలలోకి బయట నుండి క్రైస్తవ ఫాదర్ లను రప్పించి మత మార్పిడి జరిపిస్తున్నారని ఆయన ఆరోపించారు. 21 సంవత్సరాలుగా ఒకే దగ్గర తిష్టవేసిన ప్రిన్సిపాల్ ఇందుమతి వ్యవస్థలన్నింటిని తనకు అనుకూలంగా మలచుకొని హసన్‌పర్తి బాలికల రెసిడెన్సియల్ కళాశాలను చర్చిగా మార్చిందని, మతం మారడానికి ఇష్టపడని విద్యార్థినులపై జరుగుతున్న వేదింపులు బరించ లేక అనేక మంది విద్యార్థినులు తమ చదువులు మధ్యలోనే వదులుకుంటున్నారని, ప్రిన్సిపల్ భౌతిక వేదింపుల కారణంగా విద్యార్థినులు తీవ్ర భయంలో ఉన్నారని కార్యదర్శి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, పై విషయాలకు సంబందించిన వీడియోలు, ఫోటోల సాక్ష్యాలను సెక్రటరీకి సమర్పించినట్లు రావినూతుల వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి టిజిఆర్‌జెసి కేంద్రంగా సాగుతున్న మత మార్పిడులను అరికట్టాలని, ప్రభుత్వం చర్యలు చేపట్టడంలో విఫలమైతే విహెచ్‌పి ప్రత్యక్ష కార్యాచరణకు సిద్దమవుతుందని ఈ సందర్భంగా రావినూతుల శశిధర్ స్పష్టం చేశారు.

## టి.ఎన్.జి.ఒ.హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీల ఆదేశాలమేరకు సోమవారం నాంపల్లి గృహకల్పలోని టిఎన్‌జిఓ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్‌కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కేంద్ర సంఘం మాజీ సభ్యురాలు బి. రేచల్ ప్రత్యేకంగా సువార్త సందేశాన్ని సభలో చదివి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రత్యేకంగా క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి, డాన్ బాస్కో నావజీవన్ అనాధ శరణాలయంకు చెందిన 50 మంది చిన్నారులకు కేక్‌ను అందించడమేగాక, డా. ముజీబ్‌హుస్సేనీ దంపతుల తరపున చిన్నారులకు కొత్త వస్త్రాలను ,నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ,ఉపాధ్యక్షులు కస్తూరి వెంకట్, మహిళా సభ్యులు ఉమారెడ్డి,గీతా, శైలజ,సంగారెడ్డి అధ్యక్షులు మహ్మద్ జావీద్ అలీ,సీమ ముజీబ్,జిల్లా సభ్యులు ఉమర్‌ఖాన్, కె.శ్రీనివాస్,వైదిక్,శ్రీధర్‌నాయుడు,గీతా సింగ్, సుజాత,ముఖీమ్ ఖురేషి,మాజీ సభ్యులు ప్రభాకర్,దేవేందర్, జానకి,లైబ్రరి రాణి,తూమ్‌కుంట రాజు,మహ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్‌తోపాటు వివిధ యూనిట్ల మహిళలు,ప్రాథమిక కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## యువత పి.వి. చూపిన మార్గదర్శకాన్ని అవలంభించి సన్మార్గంలో నడవాలి : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః యువత మాజీ ప్రధాని పి.వి. చూపిన మార్గదర్శకాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడవాలని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్డులోని పి.వి. జ్ఞాన భూమి,పి.వి.మార్గ్‌లో మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నర్సింహారావు 20వ వర్ధంతి సంస్కరణ సభ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావుతోకల్స రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేసి,పి.వి. సమాధివద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేంకగా కంటి వైద్య శిబిరంను ప్రారంభించి, అద్దాలను పంపిణీ చేశారు. అదేవిధంగా పి.వి. నరసింహారావు క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావు,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వేణుగోపాలచారి ,పి.సి.సి. అధ్యక్షులు బి. మహేష్‌కుమార్‌గౌ డ్,ఎం.ఎల్.సి. వాణిదేవి, మాజీ ఎం.పి. కె.వి.పి. రామచంద్రరావు,మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య,జానారెడ్డి,వకుళభరణం కృష్ణ ప్రసాద్,పి.వి. రాజేశ్వర్‌రావు,అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# పాటలు మధురం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నిర్వహించిన పాటల ప్రోగ్రాంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనుముల ప్రభాకరాచారి, సహజంగా ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ గాయకుడిగా రచయితగా గుర్తింపు కార్డు పొందిన వ్యక్తిగా ఒక నాలుగైదు పాటల్ని కూడా శ్రీదేవి గారు తన కోరికపై పాడించారు పాటలను చక్కగా పాడి ప్రేక్షకులను అలరించాడు జాతీయ సమాజ హిత కార్యక్రమాలన్నిటికీ తాను ఉచితంగా పాడుతానని తన గానాన్ని అన్ని సంస్థల వారు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూర్యపత్రికకు తెలియజేశాడు అలాగే తాను ప్రజలకు తన గానంతో రచనతో యాంకర్ గా ఆనందాన్ని అందజేయడమే తన కోరిక కాబట్టి ఏ సంస్థ వారు ఎవరు పిలిచిన ఉచితంగా వచ్చేటందుకు సిద్ధంగా ఉన్నానని యీ సందర్భంగా సూర్యకి తెలియజేశారు అని నా పాటలను నన్ను హైలెట్ చేసుకుంటారాఇ అది ఆమె చూడదు కానీ ఏదో ఎంజాయ్మెంట్ ఓకేనాఒక చక్కటి గాయకుడే అనుముల ప్రభాకరాచారి. సేవలను గాయకుడిగా వినియోగించుకోవాలని అన్ని సంస్థల వారిని కోరుతున్నాను అని నువ్వు రాసినట్టుగా ఒక వార్త రాయి.ప్రోగ్రాం శ్రీదేవి డాక్టర్ శ్రీదేవి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది నెలకు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆమెను ఘనంగా సన్మానించాలరని ప్రభాకర్ చారి అని కూడా రాయి ఈ వార్త ఆమె ఏం చూడదు మనమే చూసుకుందాం నేనే చూసుకుంటా ఇప్పుడు హండ్రెడ్ రుపీస్ కూడా పంపిస్తున్న ఈ ఫోటో పంపిన ఓకేనా

## 27న శతాబ్ది దాటిన మహనీయులకు అభినందన సభ

### శ్రీ చోడేశ్వర నాట్య కళా మండలి వారిచే పౌరాణిక పద్య నాటక ప్రదర్శన

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసత్యసాయి బాబా వారి 99 వ జయంతిని పురస్కరించుకొని శ్రీ చోడేశ్వర నాట్య కళామండలి నిర్వహణలో శతాబ్ది దాటిన మహనీయులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్య సమర యోధులు ఏటుకూరి ఏటుకూరి కృష్ణమూర్తి కోసం ఏర్పాటు చేసిన ఈ అభినందన సభ కార్యక్రమానికి ముఖ్య అతిధి ఏటుకూరి బ్రహ్మానందం రిటైర్డ్ డి.ఇ.ఓ వారి సహాయ సహకారంతో జరిగే ఈ కార్యక్రమానికి కవులు, కళాకారులు హాజరు కావాలని వారి కుమారులు ఏటుకూరి చంద్రకిషోర్, ఏటుకూరి స్రవంతి చంద్రకిషోర్ లు ఒక పత్రికా ప్రకటనలోతెలియజేశారు. త్యాగరాయగానసభ మెయిన్ హాల్‌లో డిసెంబర్ 27వ తారీఖున శుక్రవారం జరిగే సభా కార్యక్రమం అనంతరం శ్రీ కృష్ణ రాయభారం సుప్రసిద్ద పౌరాణిక పర్య నాటకం మల్లాది వెంకటరమణ నిర్వహణలో ఉంటుందని నిర్వాహకులు ఏటుకూరి స్రవంతి చంద్రకిషోర్ తెలిపారు.

## పి.వి.ఘాట్‌లో పి.వి.నర్సింహారావు సమాధివద్ద నివాళులు అర్పించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃభారత మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నర్సింహారావు వర్థంతిని పురస్కరించుకుని నెక్లెస్ రోడ్డులోని పి.వి. జ్ఞాన భూమి సమాధిని మాజీ మంత్రి పి.వి. నర్సింహారావు సందర్శించి, సమాధివద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి,ఘనంగా పి.వి.కి నివాళులు అర్పించారు.

## ఎగ్జిబిషన్ సొసైటీ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో త్వరలో ప్రారంభం అయ్యే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనశాలకు విచ్చేసే సందర్శకుల సౌకర్యార్థం చేపట్టవల్సిన జాగ్రత్తలు,చర్యల గురించి ఏగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ సమావేశ మందిరంలో ఏగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతోకల్సి కో-ఆర్డినేషన్ సమావేశం సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశంలో సొసైటీ ప్రతినిధులు,సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్‌తోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
24 డిసెంబర్ 2024

## ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి అనుకూలంగా పనిచేస్తున్న అధికారులు : ఆకుల సతీష్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆక్రూఎతి కన్స్ట్రక్షన్ ఎలాంటి అక్రమాలు పాల్పడలేదని నవంబర్ 23-2024 రిపోర్ట్ (ఎన్ ఆర్ నెంబర్ సీ/178/2014) సబ్మిట్ చేయడం చూస్తేనే ఆక్రూ ఎతి కన్స్ట్రక్షన్ కి అనుకూలంగా అధికారులు పనిచేస్తున్నారని అర్థమవుతుందని ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి, సర్వే నెంబర్ 454 దాదాపు 300 గజాల ప్రభుత్వ స్థలం ఆక్రూఎతి కన్స్ట్రక్షన్ ఆక్రమించుకొని, అప్రోచ్ రోడ్ గా చూపిస్తూ









హెచ్ఎండీఏ నుంచి అక్రమగా అనుమతులు పొంది, నిర్మాణం పూర్తి చేసుకొని గేటు పెట్టుకొని దర్జాగా మట్టితో ప్రభుత్వ భూమి నుంచి రోడ్డుగా చేసుకున్న విషయంపై పలుమార్లు ఫిర్యాదు మేరకు తూతూ మంత్రంగా అక్టోబర్లో ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టారన్నారు. హందా, కలెక్టర్ కి మార్చిలో తయారు చేసిన రిపోర్ట్ నందు ఆక్రూఎతి కన్స్ట్రక్షన్ ఎలాంటి అక్రమాలు పాల్పడలేదని అంతేకాకుండా, మేము అడిషనల్ కలెక్టర్ చేసిన ఫిర్యాదు మేరకు నిజాంపేట కమిషనర్ కి ప్రభుత్వ భూమి 454కి ఫెన్సింగ్ వేయాలని లెటర్ ( ఎల్ ఆర్ నెంబర్.బి/353/2024) రాస్తూ, ఆక్రూఎతి కన్స్ట్రక్షన్ కి అప్రోచ్ రోడ్ లేదు కానీ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 454 నుంచి అప్రోచ్ రోడ్డుగా చూపిస్తూ వాడుతున్నారని అన్నారు. మరొక రిపోర్ట్ ని నవంబర్ 17 నిజాంపేట కమిషనర్ కి, ఆర్డిఓ లెటర్ రాయడం చూస్తేనే ఎమ్మార్వో ద్వంద వైఖరి అర్థమవుతుందన్నారు. ఆక్రూఎతి కన్స్ట్రక్షన్ కోసం ఒక్కొక్క అధికారికి ఒక్కొక్క విధంగా రిపోర్టర్ రాస్తూ, అప్రోచ్ రోడ్ లేనందున అనుమతులు రద్దు కాకుండా బాచుపల్లి ఎంఆర్ఓ సహకరించడం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అదేవిధంగా నిజాంపేట్ సర్వేనెంబర్ 233/13 నందు 400 గజాల స్థలం ఆక్రమించుకొని, పక్క సర్వే నెంబర్ 283 చూపిస్తూ అనుమతులు పొంది 2021 నుంచి నిర్మాణానికి ప్రయత్నిస్తూ ఉన్న అప్పటి రెవెన్యూ అధికారులు పలుమార్లు కూల్చివేతలు చేసిన, సెప్టెంబర్ 2024 బాచుపల్లి ప్రస్తుత ఎమ్మార్వో ప్రత్యక్ష /పరోక్ష సహకారం వల్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంపై పలుమర్లు పిర్యాదు చేయగా, బిల్డర్ మేడ్చల్ జిల్లా కోర్టులో ( ఓ ఎస్ నెంబర్.135/2024) అక్రమ భవనదారుడు కోర్ట్ నుండి స్టే తెచ్చుకున్న కోర్టుకి తొలగించే విధంగా ఇప్పటివరకు కౌంటర్ ఫైల్ చేయకపోవడం, అక్రమ నిర్మాణదారుడు హైకోర్టుకు (డబ్ల్యూ పి :32467/2024) వెళ్లినా కూడా హైకోర్టు కేసు కొట్టి వేయడం జరిగిందన్నారు. అయినా కూడా మండల రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం చూస్తూనే ప్రభుత్వ భూమి ఆక్రమణదారులు, భవన్ నిర్మాణదారులతో కుమ్మక్కై బిల్డర్లుకి అనుకూలంగా ప్రవర్తిస్తున్నారని, పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడమే కాకుండా, ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. బాచుపల్లి ప్రభుత్వ పాఠశాల నందు 16 క్లాసుల నిర్మాణం కోసం 1500 గజాల స్థలం తక్షణమే సర్వేనెంబర్ 2లో కేటాయించాలని ఎడల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ సిట్రూస్ సాఫ్ట్వేర్ కంపెనీ తమ ఫండ్ను వేరే స్కూళ్ళకి బదిలీ చేసే అవకాశం ఉందని ప్రభుత్వ స్థలం కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్ , అరుణ్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 153 సెల్‌ఫోన్లను రికవరీ చేసిన నార్త్ జోన్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నార్త్ జోన్ పోలీసులుకల్సి ఏకంగా 153 సెల్‌ఫోన్లను రికవరీ చేసి, సరికొత్త రికార్డును సృష్టించారు. ఈమేరకు సోమవారం నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మీ పెరుమల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సెల్‌ఫోన్ల రికవరిపై పూర్తి వివరాలను వెల్లడించారు. రికవరీ చేసిన సెల్‌పోన్లను సంబంధిత సెల్‌పోన్ల యాజమానులకు అందజేస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పలువురు ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

**ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

## కొండాపూర్‌లో ముగ్గుల పోటీలు



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ లోని మహిళా కేంద్ర సహకార సంక్షేమం, కొమిరిశెట్టి ఫౌండేషన్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామస్వామి యాదవ్, వరలక్ష్మి, ట్రెజరర్ చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ ఆదర్శప్రాయులు

### కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ 100వ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో కే.పీ.హెచ్.బి. రమ్య గ్రౌండ్స్ లో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విజేతలకు షీల్డు ప్రైజ్ మనీ బహుకరిస్తూ యువత క్రీడలలో రాణించాలని భారతదేశ గౌరవాన్ని ప్రపంచ దేశాలలో శిఖరాగ్రాన నిలపాలను యువతకు స్ఫూర్తి సందేశం ఇచ్చారు అలాగే ప్రభుత్వం యువతను క్రీడల వైపు మళ్ళించడానికి గ్రౌండ్ లో తగినంతగా ఏర్పాటు చేయాలని వాటిని శుభ్రంగా ఉంచాలని కోరారు యువత ఆడుకోవడానికి సరైన ఆట స్థలాలు లేక పెడదారులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్స్ కి ఎక్కువ అలవాటు పడి గ్రౌండ్స్ కి రాకుండా శారీరక ధృఎఢత్వం కోల్పోతున్నారు అన్నారు స్వచ్ఛభారత్ అభియాన్ నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ కి అధిక సంఖ్యలో యువత పాల్గొనడం శుభపరిణామం అన్నారు ఈ వాలీబాల్ టోర్నమెంట్ కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి




రాజేశ్వరరావు గారు వచ్చి యువతలో మరింత స్ఫూర్తిని ఉత్సాహాన్ని నింపారు ఈ కార్యక్రమంలో స్వచ్ భారత్ అభియాన్ సభ్యులు కర్ర గోపి శ్రీకర రావు, వినోద్, పవన్, గురు ప్రసాద్, ప్రేమ్ కుమార్, వీరాచారి, సత్యనారాయణ, సూరిబాబు, గణేష్, శేఖర్, సన్నీ, రవి, రేవతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృూఎశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూర్ పరిధిలోని హనుమాన్నగర్కాలనీకి చెందిన పందిరి గణేశ్ఈ నెల 21న ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల, బంధువుల వద్ద ఆరా తీసినా ఎలాంటి సమాచారం లేదు. దీంతో భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




హైదరాబాద్, మేజర్ న్యూస్: బాలానగర్ పోలీస్ స్టేషన్ లో సెమీ-క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల నేపథ్యంలో పోలీస్ స్టేషన్ లో పండుగ వాతావరణం నెలకొంది. డెక్కన్ విజన్ పాత్రికేయుడు రవి కుమార్ ఆధ్వర్యంలో ఎలిమ్ ఏం.బి. చర్చ్ యూత్ సహకారంతో నిర్వహించిన వేడుకల్లో బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు, సీఐ నర్సింహా రాజు, డిఐ నాగి రెడ్డి, పాస్టర్లు రేవ్. జి.కె. ప్రసాద్, రేవ్. కె. శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరుకాగా క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా రేవ్. జి.కె. ప్రసాద్ మాట్లాడుతూ భూలోకమునకు యేసుక్రీస్తు పుట్టుక, లోక మానవాలికి కలిగే ఆనందం గూర్చి యేసుక్రీస్తు జీవిత చరిత్ర గురించి వివరించారు. యేసుక్రీస్తును జానవం గురించి ఆరాధిస్తూ ప్రార్ధనలు, గీతాలాపనలు చేశారు. తదుపరి రేవ్. కె. శ్రీనివాస్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, క్రిస్మస్ కేక్ను బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు, సీఐ నర్సింహా రాజు, రేవ్. జికె ప్రసాద్, రేవ్. కె. శ్రీనివాస్ తోకలిసి కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు తెలిపిన ప్రేమ, కరుణ సామరస్య విలువలను కలిగి ఉండాలని కోరారు. బాలానగర్ పోలీస్ కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఆనందకరమైన సందర్భాన్ని జరుపుకోవడం, సఖ్యత పండుగ స్ఫూర్తిని బలోపేతం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఐ. బి. నాగి రెడ్డి, ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సుభాష్, సరళ, సరితా రెడ్డి, ఏఎస్ఐలు ఆంజనేయులు, నర్సింహులు, ఇతర సిబ్బంది ఎలిమ్ ఏం.బి. చర్చ్ యూత్ పరంజ్యోతి, పృూఎథ్వీ రాజ్, అనుదీప్, సందీప్, రాహుల్, జోయెల్, బన్నీ సెమీ-క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: పని కోసం వచ్చిన ఓ యువతి అదృూఎశ్యమైన ఘటన హయత్నగర్ పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. అబ్దుల్లా పూర్మెట్మండలం పసుమాముల గ్రామంలోని కాలా నగర్కు చెందిన కడమనేలి యాదమ్మ తన కూతురు మమతతో కలిసి ఈ నెల 21న హయత్నగర్ ఆర్టీసీ డిపోలో పని కోసం వచ్చారు. మధ్యాహ్నం సమయంలో మమత వాష్రూమ్కి వెళ్తున్నానని చెప్పి వెళ్లింది. ఎంతకూ తిరిగి రాకపోవడంతో చుట్టు పక్కల వెతికింది. ఆచూకీ లభించకపోవడంతో తల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.